మల్కాజిగిరి తహసీల్దార్‌గా కెవీవీ.సీతారాం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 17 : మల్కాజిగిరి మండల నూతన తహసీల్దార్‌గా కె.వీ.వీ సీతారాం శనివారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించిన సీతారాం మల్కాజిగిరి మండల తహసీల్దార్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్లాటు ఆక్రమించిన వ్యకిపై కేసు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి17: ప్లాటు ఆక్రమించిన వ్యక్తిపై కేసు నమోదైంది. సీఐ బి.రాజు కథనం ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో నివాసం ఉండే ఫైళ్ళ జనార్దన్ రెడ్డి 30 సంవత్సరాల క్రితం అన్నోజిగూడలో సర్వే నంబర్ 92లోని వెంచర్‌లో ప్లాట్ నంబర్ 78లోని 190 గజాల స్థలాన్ని తన భార్య మమత పేరున కొనుగోలు చేసి ప్రహరీ సైతం నిర్మించాడు. పక్కనే ఉన్న ప్లాట్ నంబర్ 73ను కొనుగోలు చేసిన అన్నోజిగూడకు చెందిన బి.సత్తి రెడ్డి తన ప్లాట్ విస్తీర్ణం తక్కువగా ఉందని 78 ప్లాట్ ప్రహరీని కూల్చివేసి 16 గజాల స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నించాడు. ప్రహరీని కూల్చి ప్లాటును ఆక్రమించడానికి ఎందుకు యత్నించావని ప్రశ్నించగా, బెదిరింపుల గురిచేయడంతో పోచారం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు 78వ ప్లాట్ యజమాని జనార్దన్‌రెడ్డి శనివారం తెలిపారు. సత్తి రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బేబి కిట్లు పంపిణీ

రామంతాపూర్, ఫిబ్రవరి 17: నాచారం ఈఎస్ఐ వైద్యశాలలో శనివారం అప్పుడే పుట్టిన పిల్లలకు బేబి కిట్లను బీజేపీ నాయకుడు మల్క కొమురయ్య వైద్యశాల సూపరిండెంట్ కె.కమలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు విక్రమ్, సింధునూరి విశ్వశాంత్,అభిషేక్ గౌడ్, నరేశ్, సునీల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరిజ్ఞానం పెంపునకు సదస్సులు దోహదం

మేడ్చల్, ఫిబ్రవరి 17 : పరిజ్ఞానం పెంపునకు అంతర్జాతీయ సదస్సులు దోహదం చేస్తాయని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి అన్నారు. కళాశాలలో రెండు రోజులుగా నాలెడ్జ్ ఇంజినీరింగ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ఈ సదస్సుకు 148 పేపర్స్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా వచ్చాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, కన్వీనర్ అంజాన్ షేక్, డైరెక్టర్ సరోజారెడ్డి, ప్రొఫెసర్ సచిన్ నందన్ మహంతి, ఏవో అనురాగ్ రెడ్డి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి, డీన్ లక్ష్మీదేవి, పీఆర్వో రవి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి ఆటో డ్రైవర్ ఆత్మహత్య

మల్కాజిగిరి, ఫిబ్రవరి 17: రైలు కిందపడి ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మేడ్చల్ శారానగర్‌కు చెందిన సంతోష్ కుమార్(47) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. కొన్ని నెలలుగా తాగుడుకు బానిస కావడం కిడ్నీ పాడవడంతో చికిత్స పొందుతున్నాడు. శనివారం మధ్యాహ్నం జీవితంపై విరక్తి చెంది అల్వాల్ సర్కిల్ భూదేవినగర్ రైల్వే ట్రాక్ వద్ద ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ మార్చురికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మౌలిక వసతులు కల్పిస్తాం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 17: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఆనందరావునగర్ కాలనీలో అధికారులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో శిథిలమైన డ్రైనేజీ స్థానంలో అధికారులతో సర్వే చేయించి కొత్తగా డ్రైనేజీని ఏర్పాటు చేస్తామన్నారు. అవసరమైన కాలనీల్లో సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, డీఈ రజిత, వాటర్ వర్క్స్ మేనేజర్ మల్లికార్జున్, రామారావు, వీఎన్ రాజు, అంజయ్య, సందీప్, సిందు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ వెంకట్‌రెడ్డి

మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

రామంతాపూర్: రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద కేక్ కట్ చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే..

- ఘనంగా తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు
- కేక్‌కట్ చేసి సంబురాలు చేసిన ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు
- పలు చోట్ల సేవా కార్యక్రమాలు

పీర్జాదిగూడ, ఫిబ్రవరి17: తెలంగాణ రాష్ట్ర జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మేయర్లు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు పార్టీ శ్రేణులు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల కేక్‌కట్ చేసి అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మరికొన్ని చోట్ల కార్యకర్తలు మొక్కలు నాటారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లా రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించిన తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎన్నో సంక్షమ పథకాలను అందించి బడుగు బలహీన వర్గాల ప్రజల మన్నలను పొందిన మహావ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు. అనంతరం మేయర్ వెంకట్‌రెడ్డి, కుడి కాలు కోల్పోయిన క్రాంతికుమార్ అనే వ్యక్తికి చిరువ్యాపార నిమిత్తం రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, నాయకులు, రవీందర్, పార్టీశ్రేణులు, కాలనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

☛ **మల్కాజిగిరి:** మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు సునీతరాము యాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, పరశురాంరెడ్డి, రాముయాదవ్, ఉపేందర్ రెడ్డి, అంజయ్య, అమీనుద్దిన్, జీకే హన్మంతరావు, అనిల్‌కిశోర్, సయ్యద్ మోసిన్, రమేశ్,పరమేశ్, సతీష్, వీఎన్ రాజు, సరిత, సత్యనారాయణ, సందీప్, లక్ష్మణ్‌యాదవ్, తిరుపతి రావు, ప్రభాకర్, చిన్నయాదవ్, సూరి, ఫరీద్, జనార్దన్, భాగ్యనందరావు, శ్రీనివాస్, కృష్ణ, గణేష్, సులోచన, వర్ష తదితరులు పాల్గొన్నారు.

☛ **రామంతాపూర్:** స్వరాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు మాజీ సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొనియాడారు. శనివారం రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద కేసీఆర్ జన్మదినం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి సంబురాలు నిర్వహించారు. అనంతరం హోమియోపతి వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, శ్రీకాంత్ గౌడ్, డాక్టర్ బివిచారి, ముస్తాక్, నరేశ్, యాదమ్మ, సోమిరెడ్డి, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో మొక్క నాటుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, కార్పొరేటర్లు అమర్‌సింగ్, నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం బుచ్చి యాదవ్, పప్పు అంజిరెడ్డి

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్

మల్కాజిగిరిలో భోజనాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే మర్రి

మల్లాపూర్: హెచ్‌బీకాలనీ తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

చర్లపల్లి: బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాధిక చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించిన కార్పొరేటర్ శిరిషాసోమశేఖర్‌రెడ్డి, తదితరులు

మల్లాపూర్: తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్కాజిగిరి: అల్వాల్ చౌరస్తాలో కేక్‌కట్ చేస్తున్న కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాకిశోర్

పీర్జాదిగూడ 25వ డివిజన్ వార్డు కార్యాలయంలో కేక్ కట్ చేసిన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి, కాలనీవాసులు

ఉప్పల్‌లోని గాంధీ బొమ్మ వద్ద బీఆర్ఎస్ నాయకులు జితేందర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు

కాప్రా: తహసీల్దార్ కార్యాలయం చౌరస్తా వద్ద..

నేరేడ్‌మెట్: లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్న సుమలత శర్మ, సుధాకర్ శర్మ

శామీర్‌పేటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుదర్శన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమార్, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు

ఉప్పల్: నాచారంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

చర్లపల్లి: చక్రీపురం చౌరస్తాలో మిఠాయిలను పంపిణీ చేసి రాష్ట్ర నాయకులు మహేశ్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, శివకుమార్‌గౌడ్, గిరిబాబు తదితరులు

కాప్రా: చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఉప్పల్: చిలుకానగర్‌లో కేక్ కట్ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల

కీసరలో మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు

ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదినం

మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ నేతలు

కీసర, ఫిబ్రవరి 17: మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ నేతలు భారీ ఎత్తున తరలివెళ్లారు. శనివారం మండల కాంగ్రెస్ నేతలు రామిడి విజయ్‌కుమార్‌రెడ్డి, శివలింగాల శ్రీనివాస్‌గౌడ్, చర్లపల్లి కృష్ణారెడ్డి, ముద్దం మల్లేశ్ యాదవ్, నల్ల మధుసుదన్‌రెడ్డి, రామారం ప్రదీప్‌కుమార్, కందాడి సత్తిరెడ్డి, ముద్దం శ్రీశైలంయాదవ్, రామారం సుజాతలతో పాటు పలువురు తరలివెళ్లారు. కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించారు. కీసరగుట్ట ఆలయం తరుపున ఆలయ చైర్మన్ నాగలింగం శర్మ వేదపండితులు సుధీర్‌రెడ్డి పేరుపై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. సుధీర్‌రెడ్డిని కలిసి వారు వేదఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఉమాపతిశర్మ, వెంకటేశ్, కీసర మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, అభిలాష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా కుమార్

శామీర్‌పేట, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్ సూచించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన తాడెం కుమార్‌ను బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ఆయన శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉప్పలయ్య, వెంకటేశ్, ఉమర్, శేఖర్, డేవిడ్, సత్యనారాయణ, రవి, పవన్ ముదిరా, తదితరులు పాల్గొన్నారు.

తాడెం కుమార్‌ను నియమిస్తు నియామక పత్రం అందజేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్, శ్రేణులు

రామంతాపూర్ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ రజితా పరమేశ్వర్‌రెడ్డి

కులగణన బిల్లు చారిత్రాత్మకం

రామంతాపూర్/కాప్రా/చర్లపల్లి, ఫిబ్రవరి 17: రాష్ట్రంలో కులగణన కోసం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. అసెంబ్లీలో కుల గణన కోసం బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాలనుసారం సైనిక్‌పురి చౌరస్తాలో, రామంతాపూర్ ప్రధాన రహదారిలో, చర్లపల్లి డివిజన్ చక్రీపురం చౌరస్తాలో జ్యోతిరావుపులే విగ్రహానికి శనివారం కార్పొరేటర్ స్వర్ణరాజు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు.

ఏడాదిలోపు రహదారి విస్తరణ పూర్తి

మేడ్చల్, ఫిబ్రవరి 17 : బోయినిపల్లి నుంచి మెదక్ జిల్లా కాళ్లకల్ వరకు చేపట్టిన 44వ జాతీయ రహదారి విస్తరణ పనులు ఏడాదిలో పూర్తి అవుతాయని ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు. శనివారం ఆయన మేడ్చల్‌లో వంతెను పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లపోచంపల్లి నుంచి కాళ్లకల్ వరకు రూ.530 కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. మేడ్చల్ క్లాసిక్ దాబా సమీపంలో అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో 75 పిల్లర్లు, 5 అండర్‌పాస్‌లు వంతెనలు, 5 కల్వర్టులు నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 6 లైన్ల రోడ్డు వెడల్పు 30 మీటర్లు ఉంటుందని తెలిపారు. విస్తరణ పనుల్లో హై వోల్టేజీ లైన్, చెట్ల తొలగింపునకు అనుమతులు వచ్చాయన్నారు. భూ సేకరణ ఇంకా 17.7 శాతం జరగాల్సి ఉందని తెలిపారు. మేడ్చల్ నగరానికి ఆనుకొని ఉండటంతో ప్రతి యేటా 10 నుంచి 20 శాతం ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. స్థానికులు రోడ్డు పైకి రాకుండా ఇరు పక్కలా సర్వీసు రోడ్డు నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు.

వంతెన పనులను పరిశీలిస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు

లియోనియాలో ఫ్యామిలీ డే

మేడ్చల్, ఫిబ్రవరి 17: ఆటోమెటివ్ అనుబంధ పరిశ్రమల్లో డీలర్‌షిప్‌లు, ఓఈఎంలకు క్లౌడ్ ఆధారిత సాఫ్ట్‌వేర్‌ను అందించే ప్రముఖ సంస్థ సీడీకే గ్లోబల్ ఇన్క్ హైదరాబాద్‌లోని లియోనియా రిసార్ట్‌లో శనివారం ఫ్యామిలీ డేను నిర్వహించింది.

కార్యక్రమంలో సీడీకే గ్లోబల్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఎండీ అరవింద్ చతుర్వేది, తదితరులు పాల్గొన్నారు.